# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రంభీం ఆసిఫాబాద్

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023
MANCHERIAL | KUMURAM BHEEM ASIFABAD
పేజీలు PAGES : 12


# ఏసీబీకి చిక్కిన పోలీస్

**రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ మామడ ఎస్ఐ రాజు**



లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఎస్ఐ రాజు

**నిర్మల్ జిల్లా మామడ** ఎస్ఐ రాజు స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా ఆదివారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మామడ మండలంలోని అనంతపేట్ గ్రామానికి చెందిన సల్కం సతీష్, సుదర్శన్‌లు అదే గ్రామానికి చెందిన సోప్పరి నరేశ్ ఈనెల 24న గొడవ పడ్డారు. నరేశ్ వీరిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వీరికి పోలీసుస్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్ఐ రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సతీష్ సోదరుడు తిరుమల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అధికారులు వలపన్నీ ఎస్ఐ రాజును పోలీసుస్టేషన్‌లో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకొని కేసు నమోదు చేశారు.

**- మామడ, అక్టోబర్ 29**

---

- గతంలో ఉన్నోళ్లు ఏం చేశారు.. నేను వచ్చాక ఏం జరిగిందో బేరీజు వేసుకోవాలి
- నిస్వార్థంగా ప్రజా సేవకే అంకితమై పనిచేసిన
- కరోనా, పెద్ద నోట్ల రద్దుతో ఇబ్బందైనా నిధులు తెచ్చిన
- అతి త్వరలో చెన్నూర్ ప్రగతిపై నివేదిక విడుదల చేస్తం
- పదేళ్లలో చేసిన అభివృద్ధే మా ప్రచారాస్త్రం.. మ్యానిఫెస్టో మా నినాదం..
- మంచిగ ఆలోచించి మరోసారి ఆశీర్వదించాలి
- జిల్లాలో మూడింటికి మూడు సీట్లు బీఆర్ఎస్సే గెలుస్తది
- వచ్చే నెల 7న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- 'నమస్తే తెలంగాణ'తో చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ ప్రత్యేక ఇంటర్వ్యూ..

# నేను కేసీఆర్ సైనికుడిని..

**చెన్నూర్ నియోజకవర్గ ప్రగతికి నిరంతరం కృషి చేసిన**




'నమస్తే'తో మట్లాడుతున్న చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

.. మధ్యపేజీలో

**"నేను తెలంగాణ కోసం కొట్లాడిన బిడ్డను..** 14 ఏండ్లు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేసినోడ్ని.. ఈ ఐదేళ్లు ఎమ్మెల్యేగా, గతంలో ఐదేళ్లు పార్లమెంట్ సభ్యుడిగా నిస్వార్థంగా ప్రజాసేవకే అంకితమైన. కేసీఆర్ శిష్యుడిగా.. కేసీఆర్ సైనికుడిగా చెన్నూర్ నియోజకవర్గ ప్రగతికి నిరంతరం కృషి చేసిన. గతంలో ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఉన్నవాళ్లు ఏం చేశారో... నేను ఎమ్మెల్యే అయ్యాక ఏం జరిగిందో.. బేరీజు వేసుకోవాలి. బీఆర్ఎస్ పార్టీ ఈ పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించండి. రాబోయే రోజుల్లో మేం చేయబోయే కార్యక్రమాలను మా మ్యానిఫెస్టోలో చూసి నమ్మాలి. మంచిగా ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేయండి. ఎమ్మెల్యేగా నన్ను, ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించండి.'' అని చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఆయన ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

---

# కారు.. ప్రచార జోరు

- నియోజకవర్గాల్లో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో ముందుకు..
- ఊరూరా జనంతో మమేకం



హాజీపూర్ : ప్రచారంలో భాగంగా మహిళకు మ్యానిఫెస్టో పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే దివాకర్ రావు



వేమనపల్లి మండలం కేతన్‌పల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళ



కౌటాల : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప



రామకృష్ణాపూర్ : బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న విప్ బాల్క సుమన్

.. లోపలి పేజీల్లో

**బీఆర్ఎస్ అభ్యర్థులు** ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఆదివారం క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ విస్తృతంగా పర్యటించారు. ఇక మంచిర్యాలలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, వేమనపల్లి మండలంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కౌటాల మండలంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రెబ్బెనలో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి.. సభలు, సమావేశాలు, రోడ్ షోలు నిర్వహించగా, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

- మంచిర్యాల, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



రెబ్బెన : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి

---

# కుల వృత్తులకు జీవం..

**అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పాలన**

..2లో

- యేటా బడ్జెట్‌లో అత్యధికంగా నిధుల కేటాయింపు
- ఆసిఫాబాద్ జిల్లాలో లక్షా 50 వేల మందికి లబ్ధి
- సర్వత్రా హర్షాతిరేకాలు
- మరోసారి బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటామని స్పష్టం

**సమైక్య పాలకుల పట్టింపులేని** తనంతో చిక్కి శల్యమైన చేతివృత్తులకు.. బీఆర్ఎస్ సర్కారు పునర్జీవం పోసింది. యేటా బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించి ఆయా కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చింది. ప్రధానంగా గొల్ల కుర్మలకు గొర్రెలు, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీతో పాటు నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నది. ఈ పదేళ్లలో ఇలా అనేక పథకాల ద్వారా జిల్లా వ్యాప్తంగా లక్షా 50 వేల మందికి లబ్ధి చేకూర్చి.. ఉపాధికి భరోసానిచ్చింది. తమ భవిష్యత్‌కు బాటలు వేసిన బీఆర్ఎస్ సర్కారుకు రుణపడి ఉంటామని, ఈ ఎన్నికల్లో మరోసారి గెలిపించుకొని తీరుతామని ఆయా వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

**- కుమ్రంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)**